ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

09-09-2025, మంగళవారం

## ప్రధాని నివాసానికి నిప్పు పెట్టిన ఆందోళనకారులు





.ప్రధాని కేపీ ఓలీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలు హింసాత్మకంగా మారాయి.

.నేపాల్లో కర్ఫ్యూలో 19 మరణం 145మందికి తీవ్ర గాయాలు

.ఫేస్‌బుక్, ట్విట్టర్ , ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్ వంటి ప్రధాన సోషల్ మీడియా ప్లాట్‌ఫారంలపై నిషేధం

**నేపాల్, సెప్టెంబర్08:** నేపాల్‌లో ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు హఠాత్తుగా హింసాత్మకంగా మారాయి. ఆగ్రహంతో రగిలిపోయిన యువత ఖాట్మండులోని ప్రధానమంత్రి కేపీ ఓలీ అధికారిక నివాసానికి నిప్పు పెట్టడంతో దేశవ్యాప్తంగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. రాజీనామా చేయాలని ఒత్తిడి పెడుతూ వేలాది మంది యువకులు వీధులలోకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. కేపీ ఓలీ రాజీనామా డిమాండ్‌తో ఉద్రిక్తతలు ప్రధాని తక్షణమే పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసనకారులు పార్లమెంట్ పరిసరాల్లో రహదారులను దిగ్బంధించారు. ఆ తరువాత వారు ఓలీ నివాసంలోకి చొరబడి ఫర్నీచర్‌ను ధ్వంసం చేసి, భవనానికి నిప్పు పెట్టారు. సోషల్ మీడియాపై నిషేధాన్ని ప్రభుత్వం ఎత్తివేసినా ఆగ్రహం తగ్గలేదని స్పష్టమైంది. ఈ దాడులు ప్రధాని నివాసానికే పరిమితం కాలేదు. దేశ అధ్యక్షుడు రామ్ చంద్ర పౌడెల్ అధికారిక నివాసం, మాజీ ప్రధానులు పుష్ప కమల్ దహల్ (ప్రచండ), షేర్ బహదూర్ డ్యూబా గృహాలపై కూడా నిరసనకారులు దాడి చేసి నిప్పుపెట్టారు. మంత్రులు, యూఎంఎల్ మరియు నేపాలీ కాంగ్రెస్ నేతల ఇళ్లు, కార్యాలయాలు కూడా దహనమయ్యాయి. అంతేకాకుండా ఖాట్మండులోని యూఎంఎల్, నేపాలీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయాలను కూడా నిరసనకారులు ధ్వంసం చేశారు. పరిస్థితి అదుపు తప్పడంతో ప్రధానమంత్రి కేపీ ఓలీ అత్యవసరంగా అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. సమస్య పరిష్కారం కోసం అన్ని రాజకీయ పార్టీలతో చర్చించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ క్రమంలో నేపాల్ ప్రభుత్వం మొత్తం 26 యాప్స్ పై బ్యాన్ విధించింది. సోషల్ మీడియాపై బబ్యాన్ ఎత్తేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేస్తున్నారు. అవినీతి వ్యతిరేక ఉద్యమంతో అట్టుడుకిన నేపాల్ ప్రస్తుతం నేపాల్లో కర్ఫ్యూను విధించారు. ప్రస్తుతం ఖాట్మండుతో పాటు విరాటనగర్, భరత్‌పూర్, పోఖ్రా వంటి10 నగరాల్లో ఆందోళనలుకొనసాగుతున్నాయి. గురువారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చిన ఈ నిషేధం మానవ హక్కులు, పత్రికాస్వేచ్ఛా సంఘాల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానమంత్రి కెపి శర్మ ఓలి నేతృత్వంలోని నేపాల్ ప్రభుత్వం వాక్ స్వేచ్ఛను అడ్డుకుంటుందని, వ్యాపారాలకు హాని కలిగిస్తుందని ఆరోపించింది. ఫేస్బుక్, ఇన్స్టా, వాట్సాప్ సహా పలు సామాజిక మాధ్యాలపై కూడా ప్రభుత్వం నిషేధం విధించింది.

## ప్రారంభమైన ఉపరాష్ట్రపతి ఎన్నికల పోలింగ్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్09:** నేడు (మంగళవారం) ఉపరాష్ట్రపతి ఎన్నికల పోలింగ్ జరుగుతుంది. ఉదయం 10గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5వరకు కొనసాగనుంది. పార్లమెంటు నూతన భవనంలోని ఎఫ్101 వసుధలో పోలింగ్ జరగనుంది. 6 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టి రాత్రికి విజతను ప్రకటిస్తారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థిగా సి.పి.రాధాకృష్ణన్, ఇండియా కూటమి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి తలపడనున్నారు. పోలింగ్ లో పాల్గొనని బీఆర్ఎస్, బిజెడి పార్లమెంటు ఉభయసభలకు ప్రాతినిధ్యం వహించే మొత్తం సంఖ్య 788 అయినప్పటికీ ఏడు స్థానాలు ఖాళీ కావడం వల్ల ప్రస్తుతం 781 మందే ఉన్నారు. అయితే పోలింగ్ లో పాల్గొనడం లేదని బీఆర్ఎస్, ఆర్ జెడి ప్రకటించాయి. దీనిప్రకారం 386ఓట్లు దక్కించుకున్నవారు విజేతగా నిలవనున్నారు. ప్రతిపక్ష కూటమి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డికి 314 మంది ఎంపీల మద్దతు ఉంది. దీంతో ఎన్డీయే అభ్యర్థి గెలుపు దాదాపు ఖాయమనే చెప్పాలి. భారత ఉపరాష్ట్రపతి ఎన్నిక రహస్య ఓటింగ్ ద్వారా ఒకే బదిలీ ఓటు ద్వారా దామాషా ప్రతినిధ్యవ్యవస్థకు అనుగుణంగా పార్లమెంటు ఉభయసభల సభ్యులందరితో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ద్వారా ఉపాధ్యక్షుడినిఎన్నుకుంటారు. ఒకసారి ఎన్నుకోబడిన వైస్ ప్రెసిడెంట్ ఐదేళ్ల పదవీకాలం పాటు పదవిలో కొనసాగుతారు. 2024 వరకు 14మంది>>2

## విశాఖ అభివృద్ధికి రూ.553 కోట్లతో నూతన ప్రాజెక్ట్



.సిఎం చంద్రబాబు సమక్షంలో జివిఎంసి, ఐఎఫ్సి మధ్య కుదిరిన ఒప్పందం


.నీటి శుద్ధి వల్ల వ్యాధులు తగ్గడం

.మురుగునీటి ప్రాజెక్టుతో 100 శాతం అండర్గ్రౌండ్ మురుగునీటి నెట్వర్క్

.30 ఏళ్ల జనాభా వృద్ధి అవసరాలను దృష్టిలో పెట్టుకొని దీనిని డిజైన్ చేశారు

**విజయవాడ, సెప్టెంబర్09:** విశాఖపట్నం మహానగర పాలక సంస్థ రుణం తీసుకునేందుకు సంబంధించి ఐఎఫ్ సీజీవీఎంసీ అధికారులు మధ్య ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఒప్పందం జరిగింది. అనంతరం జీవీఎంసీ అధికారులు ముఖ్యమంత్రితో సమావేశమై త్వరలో చేపట్టే అభివృద్ధి ప్రాజెక్టు వివరాలను వెల్లడించారు. ఈ ఒప్పందంతో భారతదేశంలో మొదటిసారిగా అంతర్జాతీయ ఆర్థిక సంస్థ నుంచి ప్రత్యక్ష రుణం పొందిన మున్సిపల్ కార్పొరేషన్గా జీవీఎంసీ నిలిచిందని అధికారులు తెలిపారు. మిగిలిన మొత్తంలో విశాఖపట్నంలోని మధురవాడ జోన్2లో ఆధునిక మురుగునీటి వ్యవస్థను ప్రాజెక్టులో భాగంగా అభివృద్ధి చేయనున్నారు. దీనికి మొత్తం రూ.553 కోట్లు వ్యయం అయ్యే ఈ ప్రాజెక్టులో రూ.498కోట్లు ఐఎఫ్సీ రుణంగా ఇవ్వనుంది. మిగిలిన మొత్తంలో అమృత్ 2.0 నుంచి రూ.45.64 కోట్లు, జీవీఎంసీ సొంత నిధులు రూ.9.36 కోట్లు వినియోగించనుంది. జీవీఎంసీ తనసొంత ఆదాయ వనరుల ద్వారా ఈ రుణాన్ని తిరిగి ఐఎఫ్సీకి చెల్లించనుంది. 15 సంవత్సరాల కాలపరిమితి కలిగిన ఈ రుణానికి వడ్డీ రేటు8.15 శాతం (ఫ్లోటింగ్)గా నిర్ణయించారు. నీటిశుద్ధి వల్ల వ్యాధులు తగ్గడంతో త్వరలో >>2

## కార్గిల్ వీరుడికి జోహార్.. సెల్యూట్ విక్రమ్ బాత్రా!




**న్యూఢిల్లీ, సెప్టెంబర్09:** కార్గిల్ యుద్ధ వీరుడు, కెప్టెన్ విక్రమ్ బాత్రా జయంతి నేడు. భారతదేశం గర్వించదగిన సైనికులలో ఆయన ఒకరు. 1997లో భారత సైన్యంలో లెఫ్టినెంట్గా చేరిన ఆయన, 1999లో జరిగిన కార్గిల్ యుద్ధంలో ఒక కీలకమైన పాత్రపోషించారు. కమాండింగ్ ఆఫీసర్ గా తన బలగాలను నడిపించి, అత్యంత క్లిష్టమైన మరియు వ్యూహాత్మకమైన పాయింట్ 5140ని శత్రువుల నుంచి స్వాధీనం చేసుకున్నారు. ఆ విజయం భారత సైన్యానికి ఎంతోఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ఆ మిషన్ విజయం తర్వాత ఆయన ఉపయోగించిన నినాదం యే దిల్ మాంగే మోర్" ఎంతో ప్రాచుర్యం పొందింది. దేశం కోసం వీరమరణంపాయింట్ 5140 విజయం తర్వాత, కెప్టెన్ విక్రమ్ బాత్రా పాయింట్ 4875 శిఖరాన్ని స్వాధీనం చేసుకునే మిషన్‌లో పాల్గొన్నారు. ఈ మిషన్లో ఆయన తన తోటి సైనికుడిని రక్షించే ప్రయత్నంలో భాగంగా శత్రువుల కాల్పులకు గురయ్యారు. వ్యక్తిగత భద్రతను పక్కన పెట్టి, తన దేశానికి, తనతోటి సైనికుడికి ఇచ్చినప్రాధాన్యత ఆయన ధైర్యసాహసాలకు నిదర్శనం. ఆ వీర పోరాటంలో ఆయనవీరమరణం పొందారు. ఆయన అమరత్వం దేశానికి ఎంతోగర్వకారణం. ఆయన త్యాగం ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఆయన జీవితం ఒకస్ఫూర్తికెప్టెన్ విక్రమ్‌బాత్రా ధైర్యసాహసాలు, దేశభక్తి ఎప్పటికీ స్ఫూర్తినిస్తాయి. ఆయన జీవితం ఆధారంగా షేర్షా అనే సినిమా కూడా తెరకెక్కింది. ఈచిత్రం ఆయన పరాక్రమాన్ని, త్యాగాన్ని దేశవ్యాప్తంగా ఉన్నప్రజలకుతెలియజేసింది. విక్రమ్ బాత్రా వంటి సైనికుల త్యాగాల వల్లే మన దేశం సురక్షితంగా ఉంది. ఆయనకు జయంతి సందర్భంగా యావత్ సెల్యూట్ చెబుతోంది. ఆయన త్యాగం కేవలం సైన్యానికే కాకుండా, దేశంలోని ప్రతి పౌరుడికి స్ఫూర్తినిస్తుంది.




## రేపు అనంతపురం లో 'సూపర్ సిక్స్'

**అనంతపురం, సెప్టెంబర్09:** జిల్లా కేంద్రమైన అనంతపురంలో రాష్ట్రస్థాయిలో సూపర్ సిక్స్ విజయోత్సవ సభను ఈనెల 10వ తేదీన మధ్యాహ్నం నుంచి 3.5 లక్షల మందితో భారీ ఎత్తున నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం నేతలుభారీ సన్నాహాలుచేస్తున్నారు. మధ్యాహ్నం ఒంటిగంట లోపు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి భారీ ఎత్తున జన సమీకరణకు కసరత్తు చేస్తున్నారు. ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలకు ప్రత్యేక బాధ్యతలను మంత్రులు అప్పగించారు. ఏ నియోజకవర్గంలో ఎక్కడ వాహనాలు నిలపాలి, జనాన్ని ఎక్కడ తీసుకురావాలి అన్నది కూడా పక్క ప్లాన్ తో ఎమ్మెల్యేలకు మంత్రులు, ఇతర పార్టీ రాష్ట్ర స్థాయి ముఖ్యులు ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. విజయోత్సవాలకు భారీ ఏర్పాట్లు జిల్లా మంత్రి పయ్యావుల కేశవ్ తోపాటు రాష్ట్రమంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, రాంప్రసాద్ రెడ్డి, నారాయణ, సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణరాజు, తదితరులు అనంతపురం లోని తిష్టవేసి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. మంత్రులకు తోడు జిల్లాఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రత్యేక బాధ్యతలు తీసుకొని ముందుకెళ్తున్నారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గు బాటి ప్రసాద్, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, తదితర జిల్లావిజయోత్సవాలకు భారీ ఏర్పాట్లు సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్ రాక దారులకు ఇరువైపులా పోటాపోటీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. ఎమ్మెల్యేలు, >>2

## ఎన్డీయే ఎంపీలతో ప్రధాని మోదీ కీలక భేటీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్09:** ఉపరాష్ట్రపతి ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, ప్రధాని నరేంద్రమోదీ న్యూఢిల్లీలో ఎన్డీఏ మిత్రపక్షాల పార్లమెంట్ సభ్యులతో నిన్న ఒకముఖ్య సమావేశం నిర్వహించారు.



ఈ సమావేశంలో ఎన్నికల ప్రాధాన్యతతో పాటు, దేశఆర్థిక, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ప్రధానిమోదీ దిశానిర్దేశం చేశారు. ఆత్మనిర్భర్ భారత్ దిశగా ప్రతి ఒక్కరిబాధ్యత-ప్రధాని పిలుపు ప్రధాని మోదీ మాట్లాడుతూ, దేశ స్వయం సమృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమస్థాయిలో కృషిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. భారత్‌ను ఇతరదేశాల పై ఆధారపడకుండా నిర్మాణాత్మకంగా అభివృద్ధిచేయాలని, ప్రజలలో స్వదేశీ ఆలోచనను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వదేశీ ఉత్పత్తులకు ప్రోత్సాహం-ఎంపీలకు సూచన ప్రతిఎంపీ తన నియోజకవర్గంలో స్వదేశీ మేళాలునిర్వహించాలని ప్రధాని సూచించారు. ఇందులో స్థానికంగా>>2

## ఖమ్మంలో ముగ్గురు మంత్రులు.. ఏడుగురు ఎమ్మెల్యేలు. అయినా యూరియా కొరత !!



**హైదరాబాద్, సెప్టెంబర్08:** ఉమ్మడి ఖమ్మంజిల్లాలో యూరియా కొరత రైతులనుతీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. పత్తిపంటకు అవసరమైనయూరియా దొరకక రైతులు కంటి మీద కునుకు లేకుండా గడుపుతున్నారు. కొన్ని చోట్ల రైతులు యూరియా కోసం రోజంతా క్యూ లైన్లలో నిలబడినప్పటికీ, ఒక్క బస్తాకూడా దొరకడంలేదు. ఇది వారి శ్రమను, సమయాన్ని వృథా చేస్తోంది. ఈ పరిస్థితితో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. క్యూ లైన్లలో అపస్మారక స్థితిలో రైతు ఈ సమస్య ఎంత తీవ్రంగా ఉందో చెప్పడానికి నిన్న జరిగిన ఒక సంఘటనే నిదర్శనం. యూరియా కోసం క్యూలైన్‌లో నిలబడిన ఒక మహిళా రైతు సొమ్మసిల్లి పడిపోయింది. ఇది యూరియా కొరత వల్ల రైతులు పడుతున్న శారీరక, మానసిక ఇబ్బందులకు అద్దం పడుతోంది. ఎంతో కష్టం మీద పంటలు పండించే రైతన్నలు, ఇప్పుడువాటిని కాపాడుకోవడానికి అవసరమైన ఎరువులకోసం ఇలాంటి దుర్భరపరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ప్రజాప్రతినిధులపై నిరాశ ఉమ్మడిఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు, ఏడుగురు ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ, తమకు ఎటువంటి ప్రయోజనం చేకూరడం లేదని రైతులు వాపోతున్నారు. పాలకులు తమ సమస్యను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పంటకు యూరియా అందించకపోతే, పంట చేతికి అందకుండా పోతుందని, కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి యూరియా పంపిణీని వేగవంతం చేయాలని రైతులు కోరుతున్నారు. ఈ సమస్య పరిష్కారం కాకపోతే, రైతులకు భారీ నష్టం తప్పదని రైతాంగం ఆందోళన చెందుతోంది.

## సైబర్ నేరగాళ్లకు టెలికాం శాఖ చెక్



**హైదరాబాద్, సెప్టెంబర్09:** దేశంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపే క్రమంలో కేంద్రం మరో కీలక ముందడుగు వేసింది. నకిలీ పత్రాలతో సిమ్ కార్డులు పొంది, వాటి ద్వారా సైబర్‌నేరాలకు పాల్పడుతున్న నేరగాళ్లకుటెలికాం శాఖ చెక్ పెట్టింది. దేశవ్యాప్తంగా ఈ తరహాలో ఉన్న రెండు కోట్ల సిమ్ కార్డులను టెలికాం శాఖ తాజాగా బ్లాక్ చేసింది. సంచార్ సాథి పోర్టల్ ద్వారా సైబర్ నేరాలకు వాడుతున్న సిమ్ కార్డులను గుర్తించి, వాటిని బ్లాక్ చేసినట్టు శాఖ వెల్లడించింది. రెండుకోట్ల నకిలీ సిమ్ కార్డుల బ్లాక్ సైబర్ నేరాల నివారణకు నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్‌తో పాటు తెలంగాణ సైబర్>>2




## అమెరికాలో వీసాదారులకు కొత్త హెచ్చరికలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్08:** అమెరికాలో నివసిస్తున్న హెచ్1బీ, ఎఫ్1 వీసా హోల్డర్లకు ఇది కీలకమైన హెచ్చరికగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా పార్ట్‌టైమ్ పనులు లేదా అదనపు ఆదాయం సంపాదించే ప్రయత్నాలు చేస్తే, కఠిన చర్యలు తప్పవని ఇమిగ్రేషన్ నిపుణులు స్పష్టం చేస్తున్నారు. చిన్న పొరపాటు కూడా దేశ బహిష్కరణకు దారి తీసే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. అక్రమ వలసదారులపై కఠిన చర్యలు తీసుకుంటున్న అమెరికా ప్రభుత్వం, ఇప్పుడు చట్టబద్ధంగా వీసాలతో ఉన్న వారి చర్యలపైనా కంటేస్తోంది. రాయబార కార్యాలయాలు, ఎయిర్‌పోర్ట్ ఎంట్రీ పాయింట్ల వద్ద ఇమిగ్రేషన్ అధికారులు వీసాదారులను ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా విద్యార్థి వీసా కలిగి ఉన్నప్పటి ఉద్యోగాలపై వివరాలు అడుగుతున్నారు. చిన్న తప్పిదాలనుంచి పెద్ద ఉల్లంఘనల వరకూ వారి మొత్తం రికార్డులను పరిశీలిస్తున్నారు. ఆర్థిక లావాదేవీలు కఠిన పరిశీలనలో ఈ నిఘా భాగంగా అమెరికా పన్నుల విభాగం రికార్డులు కూడా పరిశీలనలో ఉన్నాయి. వీసాదారుల ఆదాయ వివరాలు, పన్ను చెల్లింపుల్లో లోపాలు ఉన్నాయా అని ఆరా తీస్తున్నారు. ఈ సమాచారాన్ని ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి అందజేస్తున్నారు. వీసాదారుల ఆర్థిక వ్యవహారాలపై ఉన్న ప్రతి వివరాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. కేవలం ఆర్థిక వ్యవహారాలే కాదు, వీసాదారుల సోషల్ మీడియా ఖాతాలపై కూడా అమెరికా అధికారులు కన్నేశారు. వారి ఆన్‌లైన్ ప్రవర్తన, వ్యాఖ్యలు, సంబంధాలను గమనించి నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అనుమానాస్పద కంటెంట్ లేదా తప్పు ప్రవర్తన కూడా ఇబ్బందులు కలిగించవచ్చు. నిపుణుల సూచనలుఇమిగ్రేషన్ నిపుణులు వీసాదారులకు స్పష్టమైన సూచనలు ఇస్తున్నారు. అనధికారిక పనులు చేయకూడదని, అదనపు ఆదాయం కోసం అనధికార మార్గాలను వాడకూడదని చెబుతున్నారు. ఏవైనా సందేహాలు ఉంటే, న్యాయ నిపుణుల సలహా తీసుకోవాలని సూచిస్తున్నారు. చట్టబద్ధంగా ఉండటం ద్వారానే దేశ బహిష్కరణ ముప్పు నుంచి తప్పించుకోవచ్చని వారు అంటున్నారు. ప్రస్తుతం ఈ నిబంధనలు పూర్తిగా అమల్లో లేకపోయినా, జాగ్రత్తలు తప్పనిసరి. వీసా నిబంధనలు కఠినతరం అవుతున్న ఈ సమయంలో అప్రమత్తంగా ఉండటం వీసాదారుల భవిష్యత్తుకు రక్షణగా మారుతుంది. ప్రతి చర్యలో చట్టపరమైన మార్గదర్శకాలను పాటించడం ద్వారా మాత్రమే అమెరికాలో సురక్షితంగా ఉండవచ్చని నిపుణులు హితవు పలుకుతున్నారు.

## ప్రారంభమైన ఉపరాష్ట్రపతి ఎన్నికల పోలింగ్

>>ఉపాధ్యక్షులుగా పనిచేసారు.భారత తొలి ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకష్ణన్ 1952 మే 13న రాష్ట్రపతి భవన్ లో ప్రమాణ స్వీకారం చేశారు.ఎం.వెంకయ్యనాయుడు పదవి కాలం ముగిసిన తర్వాత 2022 ఆగస్టు 11న 14వ ఉపాధ్యక్షుడిగా జగదీష్ ధశేఖర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన పదవి ఇంకా రెండు సంవత్సరాలు ఉండగానే తన పదవికి రాజీనామా చేయడంలో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. రెండు ప్రధాన కూటముల ఎంపీలు ఒకొక్కక్కరుగా పార్లమెంటు నూతన భవనంలోని ఎఫ్101 వసుధలోకి చేరుకుంటున్నారు.ప్రధాని మోదీ ఎన్డీయే తరపున తొలి ఓటు వేశారు. సాయంత్రం ఐదుగంటల వరకు పోలింగ్ జరగనుంది.

## మాతా, శిశు వైద్యసేవలకు ఊతం

>>సాక్స్ అంచనా గోల్డ్‌మాన్ సాక్స్ ప్రకారం,గ్లోబల్ పెట్టుబడిదారుల నుంచి మరింత డిమాండ్ వస్తే,శ్రీ బంగారం ధర 5,000 పౌన్సుకు చేరే అవకాశం ఉంది.ఇది వారి ప్రధాన కమోడిటీ సిఫారసు.ప్రస్తుతం కొనుగోలు చేయాలా? దేశీయంగా బంగారం 1,05,800 వద్ద బలమైన మద్దతు ఏర్పరుచుకుంది,తదుపరి లక్ష్యం1,10,000 అని నిపుణులు చెబుతున్నారు.మార్కెట్స్ గ్లోబల్ స్ట్రాటజీ లీడ్ రాస్ మాక్స్‌వెల్ ప్రకారం,దీర్ఘకాలిక పెట్టుబడిదారుల కోసం ఇది మంచి సమయం కావచ్చు.గోల్డ్ కొనుగోలు చేస్తే భద్రపరచాల్సిన అవసరం లేకుండా పెట్టుబడిపెట్టవచ్చు.అయితే,తక్కువ కాలం లాభాలను ఆశించే వారు జాగ్రత్తగా ఉండాలి,ఎందుకంటే ధరలు ఇప్పటికే గరిష్టస్థాయికి దగ్గరగా ఉన్నాయి.

## ఎన్డీయే ఎంపీలతో ప్రధాని మోదీ కీలక భేటీ

>>తయారయ్యే ఉత్పత్తులను ప్రదర్శించడంతో పాటు, ప్రజల్లో వాటి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని చెప్పారు.దీనివల్ల చిన్న పరిశ్రమలు,యువ పారిశ్రామికవేత్తలకు సరైన వేదిక కలుగుతుందని అభిప్రాయపడ్డారు.జీఎస్టీపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించండి జీఎస్టీ సంస్కరణలు,వాటి ద్వారా లాభపడే విధానాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని ప్రధాని పేర్కొన్నారు.వ్యాపార వర్గాలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి,కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న విధానాలపై స్పష్టత ఇవ్వాలని సూచించారు.విదేశీ దిగుమతులపై ఆధారపడకుండా దేశీయంగా తయారయ్యే ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.దేశ అభివృద్ధికి చిన్న,మధ్య తరహా పరిశ్రమలు కీలక పాత్ర పోషిస్తున్నాయని,వాటిని బలంగా మద్దతు ఇవ్వాలన్నారు.ఉపరాష్ట్రపతి ఎన్నికలపై ఎంపీలకు ప్రత్యేక సూచనలుఈ సమావేశంలో ప్రధాని మోదీ ఉపరాష్ట్రపతి ఎన్నికలపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు.ఎంపీలు తప్పు ఓటింగ్ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.ప్రజా ప్రతినిధులు తప్పు చేస్తే, సమాజానికి చెడు సందేశం వెళ్తుందని హెచ్చరించారు.సమావేశానికి హాజరైన కీలక నేతలు ఈ సమావేశానికి కేంద్ర మంత్రి కిరణ్ సహా అనేక ఎన్డీఏ మిత్రపక్షాల నేతలు హాజరయ్యారు.అనంతరం మీడియాతో మాట్లాడిన,ప్రధాని వ్యాఖ్యలను వెల్లడిస్తూ,వాటి ప్రాముఖ్యతను వివరించారు.

## రేపు అనంతపురం లో 'సూపర్ సిక్స్'

>>ఎంపీలు, ఇతర నాయకులు మంత్రులతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.సుమారు 5లక్షల మంది జనం తరలించే విధంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్,జిల్లా ఎస్పీ జగదీష్ తదితర వివిధ విభాగాల జిల్లా అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తు న్నారు.అనంతపురం శివారులోని శ్రీనగర్ కాలనీ ఎగువ భాగంలో అయ్యప్ప గుడి సమీపంలో ఏర్పాటు చేసే బహిరంగ సభకు భారీ ఎత్తున రేయి పగళ్ళు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులతో పాటు పలువురు అధికారులు కూడా అక్కడే ఉండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. పెద్ద ఎత్తున స్టేజ్ నిర్మాణంతోపాటు జనం కోసం బారికెట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే వివిధ జిల్లాల నుంచి పోలీసు అధికారులు కూడా చేరుకున్నారు.మంగళవారం నాటికి రక్షణ వలయంలోకి సభా ప్రాంగణం చేరుకునే అవకాశం ఉంది.ఇదే సమయంలో అనంతపురం నగరంలో ప్రధాన రహదారులు ఆటు ఇటు ఫ్లెక్సీలు నిండిపోయాయి.టిడిపి,జనసేన నేతలు పెద్ద ఎత్తున సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, తదితర నాయకులకు స్వాగతం పలుకుతూ ఫ్లెక్సీలు కట్టారు. సభకు అనంతపురం సత్యసాయి ఉమ్మడి జిల్లాల నుంచి సుమారు 5లక్షల మంది జనం తరలించే విధంగా ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా గ్రామస్థాయి నుంచి బూతులు వారిగా వాహనాల ఏర్పాట్లు భోజన వసతి ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

## సైబర్ నేరగాళ్లకు టెలికాం శాఖ చెక్

>> సెక్యూరిటీ బ్యూరో సహా పలు కేంద్ర,రాష్ట్ర పోలీసు విభాగాలు దేశ, విదేశాల్లో ఆపరేషన్లు కొనసాగిస్తున్నాయి.పదుల సంఖ్యలో సైబర్ నేరగాళ్ల అరెస్టవుతుండడం,కోట్లాది రూపాయల డబ్బులు నేరగాళ్ల నుంచి జప్తు కావడం ఇదివరకే జరిగింది. అయినప్పటికీ నకిలీ పత్రాలతో భారత్లో సిమ్ కార్డులు కొనుగోలు చేసిన నేరగాళ్లు వాటిని విదేశాలకు, ముఖ్యంగా కాంబోడియా,మయన్మార్,వియత్నాం వంటి దేశాల్లోని సైబర్ నేరాలకు కేరాఫ్‌గా ఉన్న అడ్డాలకు పంపుతున్నారు. అక్కడి నుంచి పెద్ద స్థాయి నేరగాళ్లు భారత్‌ను లక్ష్యంగా చేసుకుని, ఇక్కడ ఏజెంట్లను నియమించుకుని కోట్ల రూపాయలను దోచుకుంటున్నారు.నాలుగు నెలలుగా దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాల నుంచి సేకరించిన జాబితాను పరిశీలించిన టెలికాం శాఖ,రెండు కోట్ల సిమ్ కార్డులను బ్లాక్ చేసింది.ఈ కార్డులన్నీ సైబర్ నేరాలకు వాడుతున్నట్లు శాఖ నిర్ధారించింది. టెలికాం కార్యదర్శి నీరజ్ మిట్టల్ మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సంచార్ సాథి పోర్టల్ వల్లే సైబర్ నేరాలకు పాల్పడే సిమ్ కార్డులను గుర్తించి వాటిని బ్లాక్ చేయగలుగుతున్నాం"అని తెలిపారు.

## మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా దేవుజీ



**హైదరాబాద్,సెప్టెంబర్09:**మావోయిస్టు పార్టీకి కొత్త కేంద్ర కమిటీ కార్యదర్శిని నియమించారు. కరీంనగర్ జిల్లాకు చెందిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవూజీ ఈ పదవిని చేపట్టనున్నారు. గతంలో ఈ పదవిలో ఉన్న నంబాల కేశవరావు మరణంతో ఈ స్థానం ఖాళీ అయింది.దేవుజీని కేంద్ర కమిటీ కార్యదర్శిగా నియమిస్తున్నట్లు మావోయిస్టు పార్టీ అధికారికంగా ఒక లేఖను విడుదల చేసింది.ఈ నియామకం పార్టీలో కీలకమైన మార్పుగా పరిగణిస్తున్నారు.దేవుజీ నేపథ్యందేవుజీ అలియాస్ తిప్పిరి తిరుపతి గతంలో కూడా పార్టీలో అత్యంత కీలకమైన పదవులను నిర్వహించారు. ప్రస్తుతం ఆయన సెంట్రల్ మిలిటరీ కమిషన్ చీఫ్ గా మరియు పొలిట్ బ్యూరో సభ్యుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. మావోయిస్టు పార్టీలో ఆయన అనుభవం మరియు నాయకత్వ లక్షణాలను పరిగణనలోకి తీసుకుని ఈ అత్యున్నత పదవికి ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఆయనకు పార్టీలో ఉన్న ప్రాధాన్యతను ఇది మరింత పెంచుతుంది.నంబాల కేశవరావు మృతి మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శిగా పనిచేసిన నంబాల కేశవరావు ఈ ఏడాది మే నెలలో చత్తీస్ గఢ్ లోని నారాయణపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్లో మరణించారు. ఆయన మరణం తర్వాత ఆ పదవి ఖాళీగా ఉంది. కొత్త నాయకుడి నియామకం కోసం పార్టీ నాయకత్వం కొన్ని నెలలుగా చర్చలు జరిపిన తరువాత దేవుజీని ఎంపిక చేసినట్లు సమాచారం. ఈ నియామకం ద్వారా పార్టీలో నాయకత్వ శూన్యతను పూడ్చినట్లు అయింది.

## వివేకా హత్య కేసు విచారణ మరోసారి వాయిదా వేసిన సుప్రీంకోర్టులో

**హైదరాబాద్,సెప్టెంబర్09:**రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణను సుప్రీంకోర్టు మరోసారి వాయిదా వేసింది. కేసు దర్యాప్తు సంస్థ సీబీఐ అఫిడవిట్ దాఖలు చేయడానికి మరింత సమయం కోరడంతో,తదుపరి విచారణను ఈ నెల 16వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ ఎంఎం సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం ప్రకటించింది.తదుపరి దర్యాప్తుపై సీబీఐకి ఆదేశం వివేకా హత్య కేసులో కుట్ర కోణంపై తదుపరి దర్యాప్తు అవసరమా లేదా అనే దానిపై స్పష్టత ఇవ్వాలని సుప్రీంకోర్టు గత విచారణలో సీబీఐని ఆదేశించింది. దీనిపై తమ వాదనలు వినిపించేందుకు సిద్ధం కావాలని సీబీఐ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు కోర్టుకు విన్నవించారు. అఫిడవిట్ దాఖలు చేసేందుకు గడువు కావాలని ఆయన కోరారు.సీబీఐ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, అందుకు అంగీకరించి విచారణను వాయిదా వేసింది.ఈ నెల 16న సీబీఐ దాఖలు చేయబోయే అఫిడవిట్ ఈ కేసులో కీలక మలుపుగా మారే అవకాశం ఉంది.అఫిడవిట్ దాఖలు చేయడానికి సీబీఐ మరింత సమయం కోరడంతో విచారణ వాయిదా పడింది. తదుపరి విచారణ ఈ నెల 16వ తేదీన జరుగుతుంది.మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శిగా పనిచేసిన నంబాల కేశవరావు ఈ ఏడాది మే నెలలో చత్తీస్ గఢ్ లోని నారాయణపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్లో మరణించారు.

# వార్షిక రుణ ప్రణాళిక అమలు భేష్



**హైదరాబాద్,సెప్టెంబర్09:**బ్యాంకర్ల కమిటీ నిర్ధారించిన వార్షిక రుణ ప్రణాళిక అమలు భేష్ గా ఉందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు.వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యంలోతొలి క్వార్టర్లోనే 33.64 శాతం అమలు కావడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం హైదరాబాద్లో సోమవారం జరిగింది.ఇందులో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా భావిస్తోందన్నారు. రైతుల పక్షాన రైతు రుణమాఫీ, రైతు భరోసా పేరిట రూ.30 వేల కోట్లు బ్యాంకులకు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని చెప్పారు.అలాగే వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో స్థిరమైన వృద్ధితో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్గా కూడా నిలిచిందని వెల్లడించారు.రైతులను ఒత్తిడి చేయవద్దని స్పష్టం చేశారు.ఇందిరమ్మ ఇళ్లకు, స్వయం ఉపాధి పథకాలకు,వ్యవసాయ అనుబంధ రంగా లకు విరివిగా రుణాలు ఇవ్వాలని సూచించారు.సకాలంలో రుణాలు ఇవ్వడంతో పాటు, ఆస్తుల తాకట్టు, ఫిక్స్డ్ డిపాజిట్లు అంటూ రైతులను ఒత్తిడి చేయవద్దని స్పష్టం చేశారు.బ్యాంకర్లు మానవియ కోణంలో ఆలోచించాలన్నారు. తెలంగాణ దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటి. పరిశ్రమలు, వ్యవసాయం, సేవా రంగాల్లో బలమైన వృద్ధితో పాటు, అనేక అభివృద్ధి కార్యక్రమాలను మన ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని వివరించారు. అర్హులైన రైతులకు రూ. 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, రైతు భరోసా, కొన్ని పంటలకు బోనస్, ప్రధానమధ్య తరహా సాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ వంటి వాటి ఫలితంగా వ్యవసాయం.కిసాన్ క్రెడిట్ కార్డు ఖాతాలు పునరుద్ధరించి అనుబంధ రంగాల వాటా పెరుగుతోంది అన్నారు. రైతుల కోసం ఇచ్చిన హామీని నిలబెట్టి అర్హులైన వారికి రుణ మాఫీని తక్కువ సమయంలోనే అమలు చేసి చరిత్ర సృష్టించామన్నారు. వీటిలో గణనీయ సంఖ్యలో కిసాన్ క్రెడిట్ కార్డు ఖాతాలు పునరుద్ధరించి,రైతులకు నిధులు విడుదల చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తోందని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల మహిళలను సాధికారత కల్పించేందుకు,ఆదాయ సృష్టి చేసే కార్యకలాపాలకు బ్యాంకులు మరింత రుణసహాయం చేయాలనికోరారు. వ్యాపారానికి అనుకూలమైన,సృజనాత్మక విధానాలు మరియు ప్రభుత్వ చొరవల వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెరిగి,పరిశ్రమల వృద్ధి,ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని చెప్పారు.

# రీజినల్ రింగ్ రోడ్డుకు భూములు ఇచ్చేది లేదు



**హైదరాబాద్,సెప్టెంబర్09:** అమీర్ పేట మైత్రీవనంలో ఉన్న స్వర్ణ జయంతి కాంప్లెక్స్‌లోని హెచ్ఎండీఏ ఆఫీస్‌వద్ద రైతులు ఆందోళన చేపట్టారు. రీజనల్ రింగ్ రోడ్డుకు తమ భూములు ఇవ్వబోమంటూ బాధితులు ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తత నెలకొంది. తక్కువ ధరలకు తమ భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని బాధితులు ఆరోపించారు.చౌటుప్పల వద్ద పాత అలైన్మెంట్ అమర్చారని, దానినే కొనసాగించాలని డిమాండ్ చేశారు.తమ భూముల జోలికి రావద్దంటూ నినాదాలు చేస్తూ హెచ్ఎండీఏ ఆఫీస్ వద్ద జారీగా గుమిగూడి ఆందోళన చేపట్టిన రీజినల్ రింగ్‌రోడ్డు బాధితులు, ఇటీవలే రీజినల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్కు సంబంధించిన ప్రైమరి నోటిఫికేషన్ రిలీజ్ చేసిన హెచ్ఎండీఏ అలైన్ మెంట్ విషయంలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 15 బోపు తెలపాలని కోరిన అధికారులు దీంతో హెచ్ఎండీఏ ఆఫీస్ వద్దకు వేదుకొని రైతులు మాభూములు ఇవ్వబోమంటూ ఆందోళనకు దిగారు.హెచ్ఎండీఏ ఆఫీస్ వద్ద రైతుల ధర్నా ఇటీవల రీజినల్ పూర్వకంగా రింగ్ రోడ్డు అలైన్ మెంట్ కోసం హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ ఆథారిటీ హెచ్ఎండీఏ నోటిఫికేషన్ జారీ చేసింది.ఈ అలైన్ మెంట్ జిల్లాలు,33మండలాలు,163రెవెన్యూ,పంచాయతీలకు విస్తరించగా,డిజిటల్ మ్యాచ్లు,సర్వేనెంబర్లను హెచ్ఎండీఏ అఫీషియల్ వెబ్‌సైట్లో పొందుపర్చారు. ప్రజలు,సంస్థలు 15 సెప్టెంబర్లోపు ఏమైనా అభ్యంతరాలు, సూచనలు ఉంటే హెచ్ఎండీఏ కమిషనర్కు లిఖిత ఇవ్వాలని కోరారు. దీని తర్వాత హెచ్ఎండీఏ చివరి నోటిఫికేషన్ను విడుదల చేస్తుంది. రైతులు ప్రాణం పోయినా రీజినల్ రింగ్ రోడ్డు కు భూములు ఇవ్వబోమంటూ, ప్లా కార్డులో మైత్రీవనంలోని హెచ్ఎండీఏ ఆఫీస్ వద్ద రైతుల ధర్నా నిర్వహించారు.సర్వే జరిపిన విధంగానే భూములను రింగ్ రోడ్డుకు కేటాయించాలని రీజినల్ రింగ్ రోడ్డుకు పచ్చని పంటపొలాలను లాక్కుంటున్నారని. పంట పొలాల నుంచి కాకుండా.ఇంతకు ముందు సర్వే జరిపిన విధంగానే భూములను రింగ్ రోడ్డుకు కేటాయించాలని, దక్షిణ తెలంగాణలోని 7జిల్లాలోని గ్రామాల రైతుల జారీగా ధర్నా నిర్వహించారు. ఈ మేరకు ఎస్.ఆర్.నగర్ ఇన్ స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి జోర్యం చేసుకొని రైతులకు నచ్చజెప్పి రోడ్డుపై నుండి పంపించే ప్రయత్నం చేశారు.అనిల్ కుమారుకు పోక్సో చట్టం కింద మూడేళ్ల జైలు శిక్షతోపాటు రూ.10వేల జరిమాన విధించినకోర్టు సంజీవరెడ్డినగర్,సెప్టెంబర్ 8: సనత్ నగర్ శ్రీనివాస్లు తెలిపిన వివరాల ప్రకారం సనతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోరబండా వివేకానందనగర్ కాలనీలో నివాసం ఉండే లింగంపల్లి అనీల్ కుమార్ తండ్రి ఎల్.నర్సింహ్మ (42)కు కూరట్పల్లి కోర్టులో పోక్సో చట్టం కింద 3 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10వేల రూపాయలు జరిమానా విధించినట్లు సనత్ నగర్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## ఎందుకు బీఆర్ఎస్, బీజేడీలు ఉపరాష్ట్రపతి ఎన్నికలకు దూరం?




**హైదరాబాద్,సెప్టెంబర్09:** నేడు(మంగళవారం)భారత ఉపరాష్ట్రపతి ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది.ప్రధాని మోదీ ఎన్డీయే తరపున తొలిఓటు వేశారు. సాయంత్రం ఐదుగంటల వరకు పోలింగ్జరగనుంది.పార్లమెంటు ఉభయసభలకు ప్రాతినిధ్యం వహించే మొత్తం సంఖ్య 788 అయినప్పటికీ ఏడు స్థానాలు ఖాళీ కావడంవల్ల ప్రస్తుతం 781 మందేఉన్నారు.అయితే పోలింగ్‌లో పాల్గొనడం లేదని బీఆర్ఎస్,బీజేడీ ప్రకటించాయి.రెండు ప్రధాన కూటములఎంపీలు ఒకొక్కక్కరుగా పార్లమెంటు నూతనభవనంలోని ఎఫ్101 వసుధలోకి చేరుకుంటున్నారు.ఆ రెండు పార్టీలు ఎందుకు దూరంగా ఉన్నాయి?ఒడిస్సాలోని బీజేడీ,తెలంగాణలోని బీఆర్ఎస్ పార్టీలు ఉపరాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాయి.ఈ రెండు పార్టీలు అధికార ఎన్డీఏ కూటమికి లలేదా ప్రతిపక్ష ఇండియా కూటమికి మద్దతు ప్రకటించకపోవడం, ఓటింగ్లో పాల్గొనన2కు మాతటస్థంగా ఉండడం జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది.ఒడిశా మాజీముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ నేతృత్వంలోని బీజేడీ,ఈ ఎన్నికలలో ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంది.బీజేడీరాజకీయ వ్యవహారాల కమిటీలో విస్తృత చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ ప్రకటించిందిది.ఇది కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి,ప్రతిపక్షాలఇండియా కూటమికి మధ్య తటస్థతను కొనసాగించాలనే బీజేడీ వ్యూహంగా కనిపిస్తుందిది. గతంలో బీజేడీ పలు బిల్లులకు మద్దతు ఇచ్చినా,ఈ ఉపరాష్ట్రపతి ఎన్నిక విషయంలో మాత్రం ఓటింగ్ కు దూరంగా ఉండడం ఆసక్తికరమైన అంశం.జతీయ రాజకీయాల్లో బీజేడీ తన స్వతంత్రతను చాటుకోవాలని చూస్తున్నట్లు ఈ నిర్ణయం ద్వారా తెలుస్తోంది.ప్రాతినిధ్యం లేనప్పటికీ బీఆర్ఎస్ దూరం తెలంగాణ ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ కూడా ఉపరాష్ట్రపతి ఎన్నికల ఓటింగ్ కు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంది. రాష్ట్రంలో యూరియా కొరిత కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.టి.రామారావు ప్రకటించారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం యూరియా కొరత సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యాయని ఆయన ఆరోపించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలలో నోటా ఆప్షన్ ఉండి ఉంటే దానిని ఉపయోగించుకునేవాళ్లమని,అయితే ఆఅవకాశం లేకపోవడంతో ఓటింగ్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నామనితెలిపారు.వ్యూహంప్రకారమే దూరంబీజేడీ,బీఆర్ఎస్ పార్టీలు ఉపరాష్ట్రపతి ఎన్నికలకు దూరంగా ఉండడం ద్వారా తమతమ రాజకీయ వ్యూహాలను అనుసరిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.బీజేడీ తన తటస్థ వైఖరిని కొనసాగించాలని చూస్తుండగా,బీఆర్ఎస్ మాత్రం రైతు సమస్యలను ప్రధానంగా చేసి అధికార పార్టీలపై ఒత్తిడి తేవాలని ప్రయత్నిస్తోంది.అయితే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఈ రెండు పార్టీల ప్రభావం పెద్దగా లేకపోయినా,జాతీయ రాజకీయాల్లో భవిష్యత్ కార్యాచరణను సూచిస్తున్నాయని రాజకీయనిపుణులుఅంటున్నారు. ఏదిఏమైనా నేడు ఉపరాష్ట్రపతి ఎన్నికలు సాఫీగాకొన సాగుతున్నాయి.ఎంపీలు ఒకొక్కక్కరుగా పార్లమెంటు నూతన భవనంలోని ఎఫ్101 వసుధలోకి చేరుకుని తమ ఓటును వినియోగించుకుంటున్నారు.




# గాజాను ఖాళీ చేసి వెళ్లాలంటూ నెతన్యాహు ఆదేశం

**ఇశ్రాయెల్,సెప్టెంబర్09:**ఇశ్రాయెల్,హమాస్ ల మధ్య యుద్ధం జరుగుతూనే ఉంది. తమ బంధీలను విడిచిపెట్టేంత వరకు యుద్ధం ఆపేది లేదంటూ ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు.అంతేకాదు హమాస్ ను అంతం చేసేంత వరకు నిరంతరం దాడుతూ చేస్తూనే ఉంటామని ఆయన తెలిపారు.తాజాగా నెతన్యాహు మరోసారి సంచలన ఆదేశాలు జారీ చేశారు. అక్కడి నివాసితులు వెంటనే ఆ ప్రాంతాన్ని ఖాళీ చేసి వెళ్లి పోవాలని ఆదేశించింది. హమాస్ వద్ద ఉన్న బందీలను విడుదల చేసి, ఆయుధాలు విడిచిపెట్టాలని వార్నింగ్ ఇచ్చింది. లేకపోతే తమ దాడులు మరింత ముమ్మరం చేస్తామని హెచ్చరించింది. ఇదే చివరి హెచ్చరిక అంటూ వ్యాఖ్యానించింది.మరోసారి హెచ్చరించిన నెతన్యాహు 2023 దాడుల సమయంలో హమాస్ తీసుకెళ్లిన వారిలో 48మంది ఇంకా వారి చేతిలో బందీలుగా ఉన్నారని,వారిని ఇంకా విడుదల చేయలేదని పేర్కొంది. బందీలను వెంటనే విడిచిపెట్టి, గాజా నివాసితులు ఇక్కడి నుండి వెళ్లిపోవాలని ఆదేశించారు. మరోవైపు ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల చీఫ్ వోల్కర్ టర్క్ ఇజ్రాయెల్ పై సంచలన ఆరోపణలు చేశారు. గాజాలో ఇజ్రాయెల్ చేస్తున్న మారణహోమంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గాజాలో జరుగుతున్న విధ్వంసం ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేస్తోందని విమర్శించారు. ఈ క్రమంలోనే తాజాగా నెతన్యాహూ పాలస్తీనా ప్రజలను గాజా నుంచి వెళ్లిపోవాలని ఆదేశించడం ప్రాధాన్యం సంతరించుకుంది. 64వేలమందికి పైగానే మరణించిన గాజా ప్రజలు అక్టోబరు 2023 నుంచి ఇప్పటివరకు ఇజ్రాయెల్ గాజాపై జరిపిన దాడుల్లో 64 వేలమందికి పైగా ప్రజలు మరణించారు.ఆహారం కోసం వేచిచూస్తున్న వారిపై ఇజ్రాయెల్ సైన్యం పలుమార్లు దాడులకు పాల్పడింది.దీంతోచిన్నారు,మహిళలు మరణించారు.ఆసుపత్రులపై దాడులకు తెగబడ్డారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కూడా తనవంతు ప్రయత్నంగా యుద్ధాన్ని ఆపేందుకు ప్రయత్నిస్తున్నారు.కానీ హమాస్ మాత్రం ఇజ్రయెల్ 48మంది బందీలను విడిచిపెట్టడం లేదు.రెండు దేశాలయుద్ధం వల్లసైనికులు కూడా మరణించారు.హమాస్ కూడా ఇజ్రాయెల్ పై దాడులకు పాల్పడింది.ఇశ్రాయెల్ ప్రధాన స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసింది.ఆర్థికంగా కూడా హమాస్,ఇజ్రాయెల్ తీవ్రంగా సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నా యుద్ధాన్ని మాత్రం ఆపడం లేదు.పలు ప్రాంతాల్లో దాడులు కొనసాగుతుండటంతో ప్రజలు భయంతో సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నారు.గాజా పరిస్థితి అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర చర్చనీయాంశమవుతోంది.

## డోర్నకల్లో డబుల్ రైల్వేలైన్

ఏళ్లనాటి రైల్వేలైన్ డబులింగ్ కల నెరవేరనుంది. భద్రాచలం రోడ్డు-డోర్నకల్ జంక్షన్ మధ్య డబులైన్ నిర్మాణంపై కొత్త ఆశలు చిగురించాయి.రైల్వే డబులైన్ కోసం భూసేకరణకు భారత ప్రభుత్వం నూతన గెజిట్ను విడుదల చేసింది.ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలోని ఆరు గ్రామాల పరిధిలో 355మంది రైతులనుంచి 32.03ఎకరాలభూమినిప్రభుత్వంసేకరించనుంది. భారీవ్యయం,బడ్జెట్ కేటాయింపు ఈప్రాంతంలో రెండవ రైల్వేలైన్ విస్తరణకోసం రైల్వేశాఖరూ.770.12 కోట్లు ఖర్చు చేయబోతుంది.అదే విధంగా 202324 బడ్జెట్‌లో రూ.100 కోట్ల నిధులు కేటాయించింది. ఈ రైల్వే లైన్ డబులింగ్ ప్రక్రియ పూర్తయితే భద్రాచలం రోడ్డు-డోర్నకల్ మధ్య 54.43 కిలోమీటర్ల పరిధిలోని ఆరు స్టేషన్లకు సింగిల్ లైన్ కష్టాలు తప్పనున్నాయి.



## రికార్డు మోత మోయిస్తున్న బంగారు వెండి ధరలు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్09:** దేశీయ మార్కెట్లో బంగారం,వెండి ధరలు మంగళవారం పెరిగాయ్. ఈ పెరుగుదలతో పసిడి రేటు జీవితకాల గరిష్ఠాన్ని తాకగా,వెండి ధర కూడా దాదాపు 14ఏళ్ల తర్వాతఅత్యధిక స్థాయిలన మోదైంది.పెళ్లిళ్ల,పండుగల సీజన్ దగ్గరపడుతుండటంతో కొనుగోలు ఒత్తిడి పెరగడం,అంతర్జాతీయ మార్కెట్లలో డాలర్ బలహీనపడటం వంటివిఈపెరుగుదలకు ప్రధాన కారణాలుగా విశ్లేషకులు చెబుతున్నారు. మల్టీ కమోడిటీ ఎక్స్చేంజ్(ఎంసీఎక్స్)లో మంగళవారం ట్రేడింగ్ సమయంలో 10గ్రాముల బంగారం ధర రూ.458 పెరిగి రూ.1,10,047కి చేరింది.ఇదే సమయంలో వెండి ధరకూడా కిలోకు గణనీయంగా పెరిగి కొత్త రికార్డును నమోదు చేసింది.దీనివల్ల పెట్టుబడిదారులు, ఆభరణవ్యాపారులు ఉత్సాహంతో కూడిన వాతావరణంలో ఉన్నారు.అంతర్జాతీయ ప్రభావంఅమెరికాలో ఆర్థిక సూచికలు ఆశించిన స్థాయిలో లేకపోవడం, ముఖ్యంగా ఉద్యోగాల గణాంకాలునిరాశపరచడం వల్ల డాలర్ విలువ బలహీనపడింది. ఆగస్టులో 75,000 కొత్త ఉద్యోగాలు సృష్టిస్తారని అంచనా వేయగా వాస్తవానికి కేవలం 22,000ఉద్యోగాలే నమోదు కావడం ఆర్థికనిపుణులను ఆశ్చర్యపరిచింది.దీని ప్రభావంతో అమెరికా నిరుద్యోగితరేటు 4.3 శాతానికి పెరిగింది.ఫలితంగా,ఫెడరల్ రిజర్వ్‌వడ్డీ రేట్లను భారీగా తగ్గించే అవకాశముందని అంచనాలు బలపడాయి.వడ్డీ రేట్లు తగ్గితే డాలర్ మరింత బలహీనమవుతుంది. ఈ పరిణామాలు బంగారం,వెండి వంటి విలువైన లోహాలపై పెట్టుబడులు పెరగడానికి దారితీశాయి.ఆరు వారాల కనిష్ఠానికి పడిపోవడంతో ఈ పరిణామాలతో డాలర్ ఇండెక్స్ ఆరు వారాల కనిష్ఠానికి పడిపోవడంతో పెట్టుబడిదారులు సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం వైపు మొగ్గు చూపుతున్నారు. ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ (ఐబీజేఏ) ప్రకారం, మంగళవారం 24 క్యారెట్ల బంగారం గ్రాము ధరరూ.10,804గా పలికింది.మరోవైపు,భారత్ లో గోల్డ్ ఎక్స్చేంజ్‌ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్) లలోకి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి.ఆగస్టులో 233 మిలియన్ డాలర్ల నికర పెట్టుబడులు వచ్చాయని వరల్డ్‌గోల్డ్‌కౌన్సిల్ వెల్లడించింది.సెప్టెంబర్ 17న జరగనున్న అమెరికాఫెడ్ సమావేశంలో 25బేసిస్ పాయింట్ల వడ్డీరేటు కోత విధించే అవకాశం 91 శాతం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.రాబోయే ద్రవ్యోల్బణ నివేదికలు ఫెడ్ నిర్ణయాన్ని మరింత ప్రభావితం చేయనున్నాయి.టెక్నికల్ గా చూస్తే, బంగారానికి రూ.1,08,040వద్ద మద్దతు, రూ.1,08,950 వద్ద నిరోధం వున్నాయని మెహతా ఈక్విటీస్ నిపుణుడు రాహుల్ కలాంత్రీ తెలిపారు.



# వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న మోదీ



**న్యూఢిల్లీ,సెప్టెంబర్09:** హిమాచల్ ప్రదేశ్‌లో భారీ వర్షాలు మరియు వరదల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ప్రారంభమైంది. ఆయన హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రా మరియు ఇతర వరద ప్రభావిత ప్రాంతాలను హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే చేసి పరిస్థితిని సమీక్షించారు. వరదలు, కొండచరియలు విరిగిపడటం వల్ల సంభవించిన నష్టం తీవ్రంగా ఉంది. ఈ ప్రకృతి వైపరీత్యంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ఆయన సంతాపం తెలిపారు. అధికారులతో సమీక్షా సమావేశం ఏరియల్ సర్వే తర్వాత, ప్రధానిమోదీ ధర్మస్థలచేరుకుని ఉన్నతాధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో, భారీవర్షాల వల్ల కలిగిన నష్టం, సహాయక చర్యలు, మరియు పునరావాస కార్యక్రమాల గురించి ఆయన అధికారులతో చర్చించారు. కేంద్ర ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. నష్టాన్ని త్వరగా అంచనా వేసి, బాధితులకు తగిన సహాయం అందజేయాలని అధికారులను ఆదేశించారు. పంజాబ్‌లో పర్యటన హిమాచల్ ప్రదేశ్ పర్యటన ముగించుకుని ప్రధాని మోదీ సాయంత్రం పంజాబ్‌లోని గురుదాస్‌పూర్‌కు చేరుకుంటారు. అక్కడ కూడా వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి, క్షేత్ర స్థాయిలో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. వరదల వల్ల పంటలకు జరిగిన నష్టం మరియు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన ప్రత్యేకంగా దృష్టి సారించనున్నారు. వరద బాధితులకు త్వరగా ఉపశమనం కలిగించడానికి కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు.



# రామ్మోహన్ నాయుడు కుమారుడికి లోకేశ్ ఆశీస్సులు

**విజయవాడ,సెప్టెంబర్09:** ఆంధ్రప్రదేశ్ మంత్రి నారాలోకేశ్ ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఇంటికి వెళ్లారు. ఇటీవల రామ్మోహన్ నాయుడు, శ్రావ్య దంపతులకు జన్మించిన కుమారుడిని లోకేశ్ ఆశీర్వదించారు. బాబును ఎత్తుకుని ముద్దుగా ముద్దాడి, ఆ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పర్యటన వీరిద్దరి మధ్య ఉన్న వ్యక్తిగత, రాజకీయ సత్సంబంధాలను చాటిచెప్పింది. ఇది రాజకీయ నాయకుల మధ్య ఉన్న స్నేహపూర్వక వాతావరణాన్ని సూచిస్తుంది. చంద్రబాబు పర్యటనకొంత కాలం క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఢిల్లీ పర్యటనకు వచ్చినప్పుడు రామ్మోహన్ నాయుడు ఇంటికివెళ్లి వారికుమారుడిని ఆశీర్వదించారు. తండ్రి, కొడుకులు ఇద్దరూ కేంద్రమంత్రిని వ్యక్తిగతంగా కలిసి శుభాకాంక్షలు చెప్పడం ద్వారా టీడీపీ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మధ్య ఉన్న అనుబంధం మరింత బలపడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ తరహా వ్యక్తిగత పర్యటనలు రాజకీయ సంబంధాలను మరింతసుస్థిరంచేస్తాయి. రామ్మోహన్ నాయుడు కుటుంబం రామ్మోహన్‌నాయుడు, శ్రావ్య దంపతులు2017లో వివాహంచేసుకున్నారు. వారికి 2021లో కూతురు శివం కృతిజ న్మించింది. తాజాగా, నెల రోజుల క్రితం వారికి బాబు పుట్టారు. కేంద్రమంత్రిగా రామ్మోహన్ నాయుడు బాధ్యతలు స్వీకరించిన తర్వాత వారి కుటుంబంలో ఈశుభం చోటు చేసుకుంది. నారా లోకేశ్ మరియు చంద్రబాబు నాయుడు వంటి ప్రముఖులు స్వయంగా వారిఇంటికి వచ్చి ఆశీర్వదించడం ఆ కుటుంబానికి ప్రత్యేక గౌరవాన్ని తెచ్చిపెట్టింది.

# వి. ప్రకాశ్ ను తీవ్రంగా హెచ్చరించిన జాగృతి నేతల

**హైదరాబాద్,సెప్టెంబర్09:** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించిన విచారణను సుప్రీంకోర్టు మరోసారి వాయిదా వేసింది. ఈ కేసుకు సంబంధించి అఫిడవిట్ దాఖలు చేసేందుకు దర్యాప్తు సంస్థ సీబీఐ మరింత సమయం కోరడంతో, తదుపరి విచారణను ఈ నెల 16వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ ఎంఎం సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం ప్రకటించింది. తదుపరి దర్యాప్తుపై సీబీఐకి ఆదేశం వివేకా హత్య కేసులో కుట్ర కోణంపై తదుపరి దర్యాప్తు అవసరమా? లేదా? అనే విషయంపై స్పష్టత ఇవ్వాలని గత విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు సీబీఐని ఆదేశించింది. దీనిపై తమ వాదనలు వినిపించేందుకు సిద్ధం కావాల్సి ఉందని సీబీఐ తరఫున అదనపుసొలిసిటర్ జనరల్ ఎస్వీరాజు కోర్టుకు విన్నవించారు. అఫిడవిట్ దాఖలు చేసేందుకు కొంత గడువు కావాలని ఆయన అభ్యర్థించారు. సీబీఐ చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, అందుకు అంగీకారం తెలుపుతూ విచారణను వాయిదా వేసింది. ఈ నెల 16న జరిగే విచారణలో సీబీఐ దాఖలు చేయబోయే అఫిడవిట్ కీలకం కానుంది.

# నేను క్షేమంగా ఉన్నా: కాజల్ ఇచ్చిన క్లారిటీ



**టాలీవుడ్,సెప్టెంబర్09:** ప్రముఖ నటి కాజల్ అగర్వాల్‌కి సంబంధించిన ఓ తప్పుడు వార్త సోషల్ మీడియాలో విస్తృతంగా వ్యాపించింది. ఆమె రోడ్డు ప్రమాదంలో మరణించారంటూ వచ్చిన వదంతులు అభిమానుల్లో ఆందోళన రేపాయి. ఒక్కసారిగా ఈ ఫేక్ న్యూస్ వైరల్ అవ్వడంతో అనేక మంది గందరగోళానికి గురయ్యారు. సోమవారం ఉదయం కాజల్ ప్రమాదంలో మరణించారంటూ కొన్ని పోస్టులు వేగంగా విస్తరించాయి. దీనికి తోడు కొందరు నకిలీ వీడియోలు సృష్టించి పుకార్లకు బలం చేకూర్చారు. ఆ వీడియోలు చూసిన కొందరు నమ్మకంతో సోషల్ మీడియాలో సంతాప సందేశాలు పోస్టు చేశారు. దీంతో పరిస్థితి మరింత తీవ్రతరమైంది. కాజల్ స్వయంగా ఇచ్చిన క్లారిటీ ఈ వార్త తన దృష్టికి రాగానే కాజల్ స్వయంగా సోషల్ మీడియాలో స్పందించారు."నాకు యాక్సిడెంట్ అయిందని, నేను ఇక లేనని ప్రచారం చేస్తున్నారు. ఇది పూర్తిగా నిరాధారమైన పుకారు. నిజానికి చాలా హాస్యాస్పదంగా అనిపించింది. దేవుడి దయతో నేను సంపూర్ణ ఆరోగ్యంతో, క్షేమంగా ఉన్నాను. దయచేసి ఇలాంటి వార్తలను నమ్మవద్దు, పంచవద్దు. మనం ఎల్లప్పుడూ నిజం వైపు నిలబడాలి"అని ఆమె స్పష్టం చేశారు. కాజల్ స్పష్టత ఇవ్వగానే అభిమానులు, శ్రేయోభిలాషులు ఊపిరి పీల్చుకున్నారు. తాను సురక్షితంగా ఉన్నానని చెప్పిన ఆమె సందేశం సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అయింది. ఈ క్లారిటీతో అభిమానుల్లో నెలకొన్న ఆందోళన ఒక్కసారిగా తొలగిపోయింది. కుటుంబ జీవితం వ్యాపారవేత్త గౌతమ్ కిచ్లును కాజల్ 2020లో వివాహం చేసుకున్నారు. 2022లో నీల్ అనే కుమారుడికి జన్మనిచ్చారు. ప్రస్తుతం తల్లి జీవితాన్ని ఆనందంగా ఆస్వాదిస్తూ సినిమాలకు కొంతవిరామం ఇచ్చారు. అయినప్పటికీ, అభిమానులతో సోషల్ మీడియా ద్వారా నిరంతరం సంబంధాన్ని కొనసాగిస్తున్నారు. ఈ ఘటన మరోసారి సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ ఎంత వేగంగా వ్యాపిస్తుందో చూపించింది. ప్రముఖుల పేర్లపై తప్పుడు వార్తలు సృష్టించడం కొత్తేమీ కాదు. కానీ ఇలాంటి పుకార్లు వారి అభిమానుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తాయి. కాజల్ ఈ విషయంపై ఇచ్చిన స్పష్టతతో పరిస్థితి చల్లబడినా, ఇలాంటి తప్పుడు ప్రచారాల పైజాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. కాజల్ అగర్వాల్ ఆరోగ్యంతో, క్షేమంగా ఉన్నానని స్వయంగా చెప్పడం అభిమానులకు పెద్ద ఊరట. ఫేక్ న్యూస్‌ను నమ్మకూడదని ఆమె చేసిన విజ్ఞప్తి సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఈ సంఘటన తర్వాత అభిమానులు ఆమెపై మరింత శ్రద్ధ చూపిస్తున్నారు.

# సు ఫ్రమ్ సో (జియో హాట్ స్టార్) మూవీ రివ్యూ

**టాలీవుడ్,సెప్టెంబర్05:** సాధారణంగా కన్నడ సినిమా సినీ పరిశ్రమలో తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన సినిమాలు అద్భుతమైన విజయాలను సాధించడం సర్వసాధారణం. అతి తక్కువ ఖర్చుతో నిర్మాణం జరిపినా, కథ బలంగా ఉంటే ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారనేది అనేక ఉదాహరణలతో రుజువైంది. అయితే ఈసారి అలాంటి విశేషాన్ని కన్నడ సినీ పరిశ్రమ నమోదు చేసింది. సు ఫ్రమ్ సో"అనే చిన్న సినిమా కేవలం పరిమిత ఖర్చుతో రూపొందినా, థియేటర్లలో విడుదలైన మొదటి రోజునుంచే మంచి స్పందన రాబట్టడం విశేషం. జూలై 25న విడుదలైన ఈ చిత్రానికి దర్శకుడిగా జేపీ తుమినాడ్ వ్యవహరించారు. ఆయన ఈ కథను ప్రేక్షకుల మనసులను తాకే విధంగా మలిచారు. సాధారణంగా పెద్ద సినిమాల్లో భారీ సెట్‌లు, స్టార్లు, యాక్షన్ సన్నివేశాలు ఉండటం వల్లే వసూళ్లు వస్తాయని అనుకుంటాం. కానీ సు ఫ్రమ్ సో" మాత్రం ఆ అంచనాలను తలకిందులు చేసింది. కేవలం కథన శైలి, పాత్రల సహజత్వం, ప్రదర్శనలో నైజత్వం ద్వారానే మంచి విజయాన్ని సాధిస్తోంది. అయితే, ఈ సినిమా ఈ రోజు నుంచి ప్రముఖ ఓటిటి ప్లాట్ ఫారం అయిన, జియో హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. కథ అది మూఢ నమ్మకాలు ఎక్కువగా ఉండే ఒక మారుమూల గ్రామం. అక్కడ కష్టపడి పనిచేసేవారు తక్కువ. కబుర్లతో కాలక్షేపం చేసే తాగుబోతులు ఎక్కువ. అలాంటి ఆ ఊరికి రవీంద్ర (షానీల్ గౌతమ్) పెద్దగా ఉంటాడు. మంచివాడు ధైర్యవంతుడు అనే పేరు ఆయనకి ఉంటుంది. నడి వయసు వచ్చినప్పటికీ పెళ్లి చేసుకోకుండా, ఊళ్లో ప్రతి కార్యక్రమానికి ముందు నిలబడుతూ ఉంటాడు. పెత్తనంపెద్దరికం తమకి అందకుండా చేస్తున్న అతనిపై చాలా మందికి జలస్ ఉంటుంది. ఇక అదే ఊళ్లో అశోక్ ( జేపీ తిమినాడ్) నివసిస్తూ ఉంటాడు. ఆ విలేజ్ అమ్మాయిల ముందు రవీంద్ర హీరోయిజాన్ని భరించలేని యువకులలో అతను కూడా ఒకడు. అలాంటి అతని కంట్లో ఒక అందమైన యువతి పడుతుంది. టౌన్లో చదువుకుంటూ ఆ ఊరికి వచ్చిన ఆమె పట్ల అతను ఆకర్షితుడవుతాడు. స్నానాల గదిలో ఉన్న ఆమెను రహస్యంగా చూడటానికిప్రయత్నిస్తాడు. అటుగా వచ్చినవారికి తనపై అనుమానం రాకుండా ఉండటం కోసం తనకి దెయ్యం పట్టనట్టుగా ప్రవర్తిస్తాడు. విశ్లేషణ అశోక్ ఆడిన అబద్ధం వలన, అతనికి సులోచన అనే దెయ్యం పట్టిందనే నిర్ణయానికి ఆ ఊళ్లోని వాళ్లంతా వస్తారు. అశోక్ ను ఒక గదిలో బంధిస్తారు. అతనికి పట్టిన దెయ్యాన్ని వదిలించడం కోసం, మాంత్రికుడైన కరుణాకర్ గురూజీ(రాజ్ బీ శెట్టి)ని కర్ణాటక నుంచి పిలిపిస్తారు. గురూజీ అడుగుపెట్టిన తరువాత అక్కడ ఏం జరుగుతుంది? అశోక్ ఎలాంటి పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుంది? అనేది కథ. విశ్లేషణ:ఈ మధ్య కాలంలో ఏ భాషలో చూసినా విలేజ్




నేపథ్యంతో కూడిన కథలు తెరపైకి ఎక్కువగా వస్తున్నాయి. చాలావరకూ అవి ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమా కూడా అదే కోవలోకి వస్తుందని చెప్పచ్చు. ఒక విలేజ్ కి చెందిన యువకుడు ఒక తప్పు చేస్తూ దొరికిపోతాడు. విషయాన్ని పక్కదారి పట్టించడం కోసం, తనకి దెయ్యం పట్టినట్టుగా నటిస్తాడు. ఫలితంగా అతను ఎలాంటి చిక్కుల్లో పడతాడనేది దర్శకుడు చూపించిన తీరు హాయిగా నవ్విస్తుంది.

# కాలమే అన్నింటికీ సమాధానం చెబుతుంది .డీకే శివకుమార్

**బెంగళూరు,సెప్టెంబర్09:** కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో అధికార మార్పిడి వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మరోసారి స్పందించారు. ఈ మేరకు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆశ లేకపోతే. జీవితమే లేదని, కాలమే అన్నింటికీ సమాధానం చెబుతుందంటూ డీకేశివకుమార్ పేర్కొన్నారు. ప్రముఖ జాతీయ మీడియా ఇండియా టుడే కాంక్లేవ్ సౌత్ 2025 సదస్సులో డీకే శివకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగాకాంగ్రెస్ ప్రభుత్వంలోని రెండో సగభాగం ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారా..?అన్న ప్రశ్న ఆయనకు ఎదురైంది. దీనికి డీకే స్పందిస్తూ. నేను దీనికి సమాధానం చెప్పలేను. కాలమే అన్నింటికీ సమాధానం చెబుతుంది. ఈ ప్రపంచంలో ఎవరైనా సరే ఆశతో జీవించాలి. ఆశ లేకపోతే. జీవితమే లేదు అంటూ చెప్పుకొచ్చారు. సీఎంమార్పు నిర్ణయం పూర్తిగా కాంగ్రెస్ హైకమాండ్‌దేననితెలిపారు. ఆదేశాల ప్రకారం ముందుకెళ్తామని చెప్పారు. హైకమాండ్ ఏం నిర్ణయిస్తే. దాన్ని అంగీకరిస్తామని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఆయన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.



# ఆదిలాబాద్ సిమెంటు ప్లాంటును పునరుద్ధరించాలి



**ఆదిలాబాద్,సెప్టెంబర్08:** ఖాయిలా పడిన సిమెంట్ కార్పోరేషన్‌ఆఫ్‌ఇండియా (సిసిఐ) ఆదిలాబాద్ ప్లాంటును పునరుద్ధరించాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ పరిశ్రమను తిరిగి నడిపించాలని సిఎం రేవంత్‌రెడ్డి, తానూ పలు సందర్భాల్లో కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల మంత్రి హెచ్ డి కుమారస్వామిని కలిసి కోరిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. సోమవారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిసిఐ సిఎండి సంజయ్ బంగా, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తదితరులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో పునరుద్ధరణ ప్రతిపాదనలపై శ్రీధర్ బాబుచర్చించారు. మూడు వేల మందికి ఉపాధి దొరుకుతుందని ప్లాంటును ఆధునిక యంత్రాలతో పునరుద్ధరించడానికి రూ.2 వేల కోట్లు అవసరమవు తాయని సిఎండి చెప్తున్నారని, అది జరిగితే మూడు వేల మందికి ఉపాధి దొరుకుతుందని శ్రీదర్ బాబు తెలిపారు. వెనకబడిన ఆదిలాబాద్ జిల్లాలోని ఈ భారీ పరిశ్రమను పూర్తి స్థాయిలో కేంద్ర ప్రభుత్వమే రివైవ్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో కోరారని తెలిపారు.. కేంద్రం ప్రతిపాదిస్తున్నట్టుగా ప్లాంటు ప్రైవేటీకరణను (డిస్ ఇన్వెస్ట్ మెంటును) తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. పునరుద్ధరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సిసిఐ కోరుతోందని, త్వరలోనే దీనిపైన తమ అభిప్రాయాలను అందచేస్తామని వెల్లడించారు. ఆదిలాబాద్ నాణ్యతతో కూడిన సున్నపురాయి గనులు రెండు వేల ఎకరాల్లో నాణ్యతతో కూడిన సున్నపురాయి గనులు ఉన్నందున ప్లాంటు నిర్వహణ అసాధ్యమేమీ కాదని శ్రీధర్ బాబు చెప్పారు. సమావేశంలో మైన్స్ అండ్ జియాలజీ ముఖ్యకార్యదర్శి ఎన్. శ్రీధర్, గనుల శాఖ డైరెక్టర్ వల్లూరు క్రాంతి, టిజిఐఐజి ఎండి శశాంక తాండూరు సిసిఐ ప్లాంట్ జిఎం శరద్ కుమార్, సిసిఐ రీజినల్ మేనేజర్ ఉమేశ్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారిలు కూడా సమావేశానికి హాజరై తమ సూచనలను వెల్లడించారు.

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ మహిళా అధికారి

**హైదరాబాద్,సెప్టెంబర్09:** హైదరాబాద్ శివారులోని నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ మణి హారిక అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఒక ప్లాట్‌కు సంబంధించిన (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) కోసం ఆమె ఓ వ్యక్తి నుంచి రూ.10 లక్షల లంచం డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా, ఆమె రూ.4 లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఏసీబీ అధికారులు వరుసగా దాడులు చేస్తున్నప్పటికీ, అవినీతికి పాల్పడుతున్న అధికారుల తీరు మారకపోవడం విచారకరం. కన్నీరు పెట్టుకున్న మణి హారిక లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడిన తర్వాత టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ మణి హారిక కన్నీరు పెట్టుకున్నారు. తన పొరపాటును గుర్తించి పశ్చాత్తాపం చెందారు. అయితే, చట్టం ప్రకారం ఆమెపై చర్యలు తీసుకుంటామని ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ ఘటన ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకా కొనసాగుతున్న అవినీతికి అద్దం పడుతోంది. ప్రభుత్వ అధికారులు ప్రజల నుంచి లంచాలు డిమాండ్ చేయడం, వారిని ఇబ్బందులకు గురి చేయడం అనేది సమాజంలో ఒక పెద్ద సమస్యగా మారింది. అవినీతిపై పోరాటం అవినీతిని నిర్మూలించడానికి ఏసీబీ నిరంతరం కృషి చేస్తోంది. ప్రజలు కూడా ఏ అధికారి లంచం డిమాండ్ చేసినా భయపడకుండా ఏసీబీకి ఫిర్యాదు చేయాలని కోరుతున్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడటానికి ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 ఎల్లప్పుడూ అందుబాటులో ఉంది. ఈ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే, ఏసీబీ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటారు.

# అనుమతి లేకుండా తన ఫోటోలను వాడరాదని హైకోర్టును ఆశ్రయించిన ఐశ్వర్య రాయ్

**బాలీవుడ్,సెప్టెంబర్08:** నటి ఐశ్వర్యరాయ్ తాజాగా ఢిల్లీహైకోర్టును ఆశ్రయించారు. తన అనుమతి లేకుండా తనపేరు, ఫొటోలు, వీడియోలను వాడుతున్నారని ఆమె ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా కొంతమంది వ్యక్తులు తన రూపాన్ని, పేరును ఆధారంగా చేసుకొని కృత్రిమమేధస్సు సాంకేతికతతో అశ్లీలకంటెంట్ తయారు చేసి ఇంటర్నెట్‌లో ప్రచారం చేస్తున్నారని ఆమె తరఫున సీనియర్ అడ్వకేట్ సందీప్ సేథీ వాదించారు. పూర్తిగా అసత్యమైన సన్నిహిత ఫొటోలు ఇంటర్నెట్‌లో వ్యాప్తి చెందుతున్నాయి. ఎవరికీ ఆమెపేరు, ఫొటోలు, రూపం వాడుకునే హక్కు లేదు. ఒక వ్యక్తి ఆమె ఫొటోలతో డబ్బు వసూలు చేస్తున్నాడు. ఇది అత్యంత దురదృష్టకరమైన విషయం"అని ఆయన కోర్టుకు వివరించారు. వ్యక్తిగత గోప్యత, హక్కులను రక్షించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని ఐశ్వర్య కోరారు. మన విలువను నిర్ణయించేది సోషల్‌మీడియా కాదు ఈమధ్యకాలంలో సోషల్ మీడియా ప్రభావం గురించిన తన ఆందోళనలను కూడా ఐశ్వర్య అనేక సందర్భాల్లో వెల్లడించారు. ఇప్పుడున్న తరుణంలో యువత, పెద్దలు కూడా లైక్స్, కామెంట్స్ కోసం సోషల్ మీడియాలో ఎక్కువ సమయంగడుపుతున్నారు. వాటిని బట్టితమ విలువను కొలుస్తున్నారు. కానీ ఇవి నిజజీవితాన్ని ప్రతిబింబించవు" అని ఆమె పేర్కొన్నారు. తాను ఓతల్లిగా, మహిళగా చిన్నారులపై ఈ మాధ్యమాల ప్రభావం ఎలా ఉంటుందో చూసి కలత చెందుతున్నానని అన్నారు. తాజాగా లోరియల్ పారిస్ లెసన్స్ ఆఫ్ వర్త్ సిరీస్‌లో భాగంగా ఐశ్వర్యరాయ్ చేసిన వీడియోలో కూడా ఇలాంటి బలమైన సందేశం ఉంది. మనవిలువను నిర్ణయించేది సోషల్ మీడియాకాదు. అది మనలోనే ఉంటుంది. ఆవిలువను మన మేమనకు ఇవ్వాలి. ప్రతిలైక్, కామెంట్ మన ఆత్మగౌరవాన్ని కొలిచే సాధనంకాదు. కాబట్టి అద్దంలో చూసుకుని మనమే మనతో ఐ యామ్ వర్త్ ఇట్ అని చెప్పుకోవాలి" అని సందేశమిచ్చారు. ఈ వీడియో పెద్ద ఎత్తున వైరల్ అవుతూ, యువతలో చర్చనీయాంశమైంది. వయస్సుతో సంబంధం లేకుండా ఐశ్వర్య అభిప్రాయంలో వయస్సుతో సంబంధం లేకుండా అందరూ సోషల్ మీడియాకు బానిసలుగా మారుతున్నారని ఆందోళన. బయట నిజజీవితాన్ని అర్థం చేసుకోవాలంటే సోషల్ మీడియా మోజు దాటిపోవాలని ఆమె సూచించారు. ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం కోసం సామాజిక మాధ్యమాల్లో వెతకడం తప్పు. అసలు విలువ మనలోనే ఉందని, దాన్ని మనమే గుర్తించుకోవాలని ఆమె అన్నారు. ఈ వ్యాఖ్యలు, కోర్టులోపల మరియు బయట ఆమె చూపిస్తున్న ధైర్యం, స్పష్టత నేటి తరం యువతకు కావలసిన పాఠంగా నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. ఆమె వ్యక్తిగత హక్కులను కాపాడుకోవడమే కాకుండా, సమాజంలో నిజమైన విలువలపై చర్చను తెరపైకి తీసుకురావడం విశేషంగా మారింది.




# ఆసియా కప్ సందడి .. టోర్నీ విజేతలకు భారీ ప్రైజ్ మనీ




**న్యూఢిల్లీ,సెప్టెంబర్09:** క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆసియా కప్ 2025 సందడి ప్రారంభమైంది. టీ20 ప్రపంచకప్ ముందు జరుగుతున్న ఈ మెగా టోర్నమెంట్, ఈ రోజు నుంచి యూఏఈ వేదికగా మొదలైంది. గతసారి విజేతగా నిలిచిన టీమిండియా మరోసారి టైటిల్ గెలుచుకోవాలని సంకల్పంతో బరిలోకి దిగుతోంది. ఎనిమిది జట్లు, రెండుగ్రూపులు ఈసారి టోర్నమెంట్‌లో మొత్తం ఎనిమిది జట్లు పోటీపడుతున్నాయి. వీటిని రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్‌ఏ: భారత్, పాకిస్థాన్, యూఏఈ, ఒమన్ గ్రూప్‌బీ: శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, హాంకాంగ్ ఈ జట్లు సూపర్‌ఫోర్ దశకు చేరేందుకు తీవ్రంగా తలపడనున్నాయి. ముఖ్యంగా భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌పై అభిమానుల దృష్టి ఎక్కువగా ఉంది. తొలి మ్యాచ్ అబుదాబిలో టోర్నమెంట్‌లో భాగంగా తొలి మ్యాచ్ ఈ రోజు అబుదాబి వేదికగా ఆఫ్ఘనిస్థాన్, హాంకాంగ్ మధ్య జరుగుతుంది. భారత జట్టు రేపు యూఏఈతో తన మొదటి పోరును ఆడనుంది. ఇక అభిమానులంతా ఎదురుచూస్తున్న భారత్–పాకిస్థాన్ హై వోల్టేజ్ మ్యాచ్ ఈ నెల 14న జరగనుంది. భారత క్రికెట్ అభిమానులను దృష్టిలో ఉంచుకుని దాదాపు అన్ని మ్యాచ్‌లను రాత్రి 8 గంటలకు ప్రారంభించేలా షెడ్యూల్ రూపొందించారు. సెప్టెంబర్ 28న దుబాయ్‌లో జరగనున్న ఫైనల్ మ్యాచ్‌తో ఈ మెగా టోర్నీ ముగియనుంది. ఈసారి టోర్నీ విజేతలకు భారీ బహుమతులు సిద్ధంగా ఉన్నాయి. గత ఎడిషన్‌తో పోలిస్తే 50 శాతం పెంచి, విజేత జట్టుకు రూ.2.6 కోట్లు, రన్నరప్ జట్టుకు రూ.1.3 కోట్లు అందజేయనున్నారు. దీంతో జట్ల మధ్య పోటీ మరింత రసవత్తరంగా మారనుంది. ఆసియా కప్ 2025 ప్రసార హక్కులను సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ దక్కించుకుంది. మ్యాచ్‌లు టీవీతో పాటు డిజిటల్‌గా సోనీలివ్ యాప్ మరియు వెబ్‌సైట్‌లో ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. దీంతో అభిమానులు ఎక్కడున్నా మ్యాచ్‌లను వీక్షించే అవకాశం ఉంది. భారత జట్టు స్క్వాడ్ ఈ టోర్నీలో భారత్ అత్యుత్తమ జట్టుతో బరిలోకి దిగుతోంది. ప్రధాన ఆటగాళ్లు:సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభమన్ గిల్ (వైస్ కెప్టెన్), హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, సంజు శాంసన్, రింకూ సింగ్. ఆల్‌రౌండర్లు: అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, శివమ్ దుబే, అక్షర్ పటేల్. రిజర్వ్ ప్లేయర్లు: ప్రసిద్ధ్ కృష్ణ, వాషింగ్టన్ సుందర్, రియాన్ పరాగ్, ధ్రువ్ జురెల్, యశస్వి జైస్వాల్. అభిమానుల్లో ఉత్సాహం ఆసియా కప్ ప్రారంభం కావడంతో అభిమానుల్లో ఉత్సాహం ఉప్పొంగుతోంది. ముఖ్యంగా భారత్–పాకిస్థాన్ పోరును ప్రత్యక్షంగా చూసేందుకు టిక్కెట్ల కోసం అభిమానులు పోటీ పడుతున్నారు. టోర్నమెంట్ అంతా ఉత్కంఠ, ఉత్సాహం నింపబోతుందని క్రికెట్ ప్రేమికులు ఆశిస్తున్నారు.

# ట్రంప్ నిర్ణయాలతో అమెరికా ఆర్థిక మాంద్యంతో విలవిల




**వాషింగ్టన్,సెప్టెంబర్09:** అమెరికా అధ్యక్షుడిగా రెండవ సారి ప్రమాణ స్వీకారం చేసిన ట్రంప్ పలు సంచలన నిర్ణయాలు తీసుకుంటూ ప్రపంచ దేశాలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. టారిఫ్‌లను పెంచి, ఇతర దేశాలతో శత్రుత్వాన్ని కొనితెచ్చుకుంటున్నారు. ఇక వీసాల విషయంలో కూడా కఠిన నిర్ణయాలు తీసుకుంటూ, విదేశీయులను గణనీయంగా అదుపు చేస్తున్నారు. నిత్యం ఏదో ఒక సంచలన వార్తతో వార్తలో నిలుస్తున్నారు. తాజగా ట్రంప్ నిర్ణయాలతో అమెరికాలో ఆర్థికమాంద్యం తీవ్రస్థాయిలో కొట్టుమిట్టాడుతున్నది. మూడీస్ అనలిటిక్స్ చీఫ్ ఎకనామిస్ట్ మార్క్ జాండి ఇటీవల యుఎస్ రెసిసెన్ పై ఒక హెచ్చరిక విడుదల చేశారు. అమెరికా జిడిపలో మూడింట ఒక వంతువాటా కలిగిన రాష్ట్రాలుఇప్పటికే మాంద్యంలో ఉన్నాయని, లేదా మాంద్యం అధిక ప్రమాదంకు చేరుకున్నాయని చెప్పారు. దేశవ్యాప్తంగా మాంద్యం ప్రభావం పెరుగుతూనే ఉంది. ముఖ్యంగా మిడ్వెస్ట్, రస్ట్ బెల్ట్ ప్రాంతాలకు చెందిన రాష్ట్రాలు ఆర్థిక మాంద్యంలో కూరుకుపోయాయి. ఇది పారిశ్రామిక, వ్యవసాయ రంగాలపై ప్రత్యక్షంగా ప్రభావాన్ని చూపిస్తోందని హెచ్చరించారు. పలు ప్రాంతాల్లో సంకేతాలు కనిపిస్తున్నాయి. మార్క్ జాండి ఫైనాన్షియల్ టైమ్స్‌తో మాట్లాడుతూ. అమెరికాలోని వివిధ ప్రాంతాలలో ఆర్థిక మాంద్యం సంకేతాలు కనిపిస్తున్నాయని తెలిపారు. కాలిఫోర్నియా, టెక్సాస్, న్యూయార్క్ వంటి పెద్ద రాష్ట్రాలు మాత్రమే కొంచెం స్థిరంగా ఉన్నాయి. ఎందుకంటే ఈ మూడు రాష్ట్రాలు కలిపి అమెరికా జిడిపిలో మూడింట ఒక వంతు వాటాను కలిగి ఉన్నాయి. ఈ మూడు రాష్ట్రాలు జాతీయ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన భాగంగా నిలుస్తున్నాయి. వ్యవసాయం, తయారీలలో అధిక మాంద్యం ప్రత్యేకంగా ఈ ఆర్థిక మాంద్యం ప్రభావం వ్యవసాయం, తయారీ, నిర్మాణం రంగాల్లో స్పష్టంగా తెలుస్తోంది. ఈ రంగాలు ప్రత్యేకంగా గ్రామీణ, పారిశ్రామిక ప్రాంతాలలో తీవ్రంగా ప్రభావితమవుతున్నాయి. ట్రంప్ పరిపాలనలో తాజా సుంకాలు విధించడం.